www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..

పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 115 | శనివారం 5 | అక్టోబర్ 2024

మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనుమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు.



# కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మానానికి అనుమతి

- క్రీడాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- అంతర్జాతీయ స్థాయిలో కొత్తగా క్రీడా విధానం
- క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ
- యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్ల ఏర్పాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** కేబీఆర్ పార్క్ చుట్టూ రూ. 826కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు. యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం. 45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు.

మిగతా 2 లో

## ధరణి పోర్టల్ రద్దు..

- త్వరలో కొత్త చట్టం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

2 లో..



## చత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 36 మంది మావోయిస్టుల హతం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

2 లో..



## ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలపై వేటు

2 లో..



## రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

- రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు
- రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- తొర్రూరు రైతు ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు

**మహబూబాబాద్, అక్టోబర్ 4 :**

పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క - సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

మిగతా 2 లో

## మహిళలకు కరువైన భద్రత

హెచ్చరించినా నిర్లక్ష్యం వీడని కాంగ్రెస్ సర్కార్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

2 లో..

## 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

- రుణమాఫీ కాలేదని వ్యవసాయ మంత్రే చెప్పారు
- సీఎం బండారం మరోసారి బట్టబయలైంది
- 100% రుణమాఫీ పూర్తి చేశామన్నది డొల్లమాటలే
- రాబందు ప్రభుత్వంతో రైతులకు ప్రయోజనం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడంతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందని కేటీఆర్ అన్నారు. 100% రుణమాఫీ పూర్తి చేశామన్న ముఖ్యమంత్రి డొల్లమాటలే అని మరోసారి తేలిపోయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్న సన్నాసి మాటలు మోసం తప్ప మరొకటి కాదా అని ప్రశ్నించారు.



మిగతా 2 లో

## మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

### ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దు

- రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం
- అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం
- ఖచ్చితంగా 2 లక్షల వరకు మాఫీ చేసి తీరుతాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** రుణమాఫీ గురించి పట్టించుకోని పార్టీలు ప్రస్తుతం మాట్లాడుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.. కష్టమైనా ఒక పథకాన్ని ఆపైన సరే రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాను అమలు చేస్తాం.. అన్ని సబ్సిడీ పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం.. ఖచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతాం అన్నారు.



## యూట్యూబర్ హర్ష సాయిపై మరో ఫిర్యాదు



3 లో..

## కొండా సురేఖను వదిలే ప్రసక్తి లేదు

అక్కినేని అఖిల్ కీలక వ్యాఖ్యలు



3 లో..

## మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదు

- మూసీ పేరుతో జైకా నుంచి కేటీఆర్ వెయ్యి కోట్లు రుణం
- అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నరు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసోచాం ఆధ్వర్యంలో హెచ్ఐసీసీ నోవాటెల్ లో జరిగిన "అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2024" కు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. మూసీ పేరుతో జైకా నుంచి వెయ్యి కోట్లు రుణం తీసుకున్న కేటీఆర్, అధికారం పోగానే మూసీ ప్రక్షాళన వద్దని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే, రాజకీయాలు తగదని ప్రతిపక్షాలకు సూచించారు.

మిగతా 2 లో





## నేడు హర్యానా పోలింగ్

పోలింగ్ కేంద్రాలవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు

2 లో..

## త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు



# రేవంత్ రెడ్డి మొనగాడు కాదు.. మోసగాడు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాల పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఆగష్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని అన్ని దేవుళ్లపై ఒట్టుపెట్టి మోసగాడిగా మారారని హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మొనగాడు కాదు మోసగాడు అని విమర్శించారు. 31 కుంటి సాకులు చెప్పి రేవంత్ రుణమాఫీ ఎగ్గొడుతున్నారని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే ఊరుకోమని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి దసరాలోపు రైతుబంధు డబ్బులు ఇవ్వాలని హరీష్‌రావు కోరారు. హామీలు అమలు చేసే వరకూ రేవంత్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఒక్క బస్సు తప్ప రేవంత్ పాలన అంతా తుస్సేనని హరీష్‌రావు విమర్శించారు. రైతులు చనిపోయినా రేవంత్‌కు కనికరం లేదా అని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసన వచ్చినప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు నిలదీయాలని అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి గుండాగిరిచేస్తే బీఆర్ఎస్ నేతలు చూస్తూ ఊరుకోరని హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. పాలకుర్తికి ఇద్దరు ఎమ్మెల్యేలట... అయినా అభివృద్ధి జరగడం లేదని హరీష్‌రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్, అబద్దాలకోరు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శలు చేశారు. ఇవాళ (శుక్రవారం) తొర్రూరులో ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూదనాచారి, మాలోతు కవిత, రుణమాఫీ కానీ రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకరరావు మాట్లాడుతూ... సీఎం అయ్యాక రేవంత్‌రెడ్డి అబద్దాలు ఎక్కువ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఎందుకు ఓడించామని ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. రుణమాఫీ చేసేదాక వదిలిపెట్టామని ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరించారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు. 405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇన పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి. మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త క్రీడా విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు , ఏపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి , ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ గా తీర్చిదిద్దాలని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ తరహాలో నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలి. యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండాలన్నారు. ఈ యూనివర్సిటీలో క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో చేర్చాలని అన్నారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, ఓయూలోని వెలోడ్రోమ్ ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియంలు అన్నింటినీ ఒకే గొడుకు కిందకు తెచ్చి స్పోర్ట్ హబ్‌గా మార్చాలని అన్నారు,. తెలంగాణ భౌగోళిక పరిస్థితులతో పాటు ఇక్కడి యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి. శిక్షణకు దేశ విదేశాల్లో ఉన్న కోచ్‌లను రప్పించాలని ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు.

# రాష్ట్రంలో మహిళలకు కరువైన భద్రత

- హెచ్చరించినా నిర్లక్ష్యం వీడని కాంగ్రెస్ సర్కార్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



**హైదరాబాద్, అక్టోబర్ 4 :** రాష్ట్రంలో బాలికలు, మహిళలకు భద్రత కరువైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడటం లేదని ఆగ్రహం వ్యక్తంచేరు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట అత్యాచార ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసిందన్నారు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళలకు భద్రత లేదని తేటతెల్లమయిందంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రాష్ట్రంలో బాలికలకు, మహిళలకు భద్రత కరువైంది. భద్రత కల్పించవలసిన ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది. ఇద్దరు మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార ఘటన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించినా నిర్లక్ష్యం వీడ లేదు. ఫలితంగా ప్రతిరోజూ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట అత్యాచార ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. 9 నెలల కాంగ్రెస్ పాలనలో రెండు వేలకు పైగా అత్యాచారాలు జరిగాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. హోం మంత్రిత్వ శాఖను కూడా తానే నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. గత ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. షీ టీమ్స్, సఖి భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి భద్రత కల్పించింది. కానీ ఇందిరమ్మ రాజ్యం అని ఊదరగొట్టడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలో మహిళా భద్రత లేదని తేటతెల్లమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి శాంతి భద్రతల పర్యవేక్షణకు చర్యలు చేపట్టాలి. మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు'.

# ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలపై వేటు

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** తెలంగాణలో పోలీసుల ప్రక్షాళన మొదలైంది. అక్రమ దాడులను దుర్వినియోగం చేస్తున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్-2లోని తొమ్మిది జిల్లాల్లో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను వీఆర్‌వోలుగా కొనసాగిస్తూ మల్టీజోన్-2 ఐజీపీ వి.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో పెట్టినవారిలో సంగారెడ్డి రూరల్, తాండూరు రూరల్, తాండూరు టౌన్ సీఐలతో పాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్(ఎస్), పెన్‌పహాడ్, వాడపల్లి, హాలియా ఎస్ఐలుగా ఉన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న కొందరిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు ఐజీ తెలిపారు. త్వరలో వారిని లూప్‌లైన్‌కు బదిలీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఒక సీఐ, 14 మంది ఎస్సైలు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి గండి పడుతుంది. అదేవిధంగా వాగులు, నదీ ప్రాంతాల్లో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. అదేవిధంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ సీరియస్‌గా ఉన్నారని ఐజీ తెలిపారు. ఇప్పటికే నేరస్తులతో పనిచేసిన ఆదివాదేవిపల్లి, వేములపల్లి, నారత్‌పల్లి, చందూరు, మాడుగులపల్లి, తిప్పర్తి, చింతలపాలెం, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, అచ్చంపేట, బొంరాస్‌పేట, తండు ఆర్, చిన్నంబావి ఎస్సైలను ఐజీ బదిలీ చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఐజీ హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే రహస్య విచారణ జరుగుతోందని తెలిపారు. స్థానికంగానే కాకుండా అంతర్రాష్ట్రానికి కూడా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ప్రధాన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలను ఐజీ సత్యనారాయణ ఆదేశించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా, జూదం, మట్కాను పూర్తిగా నిషేధించాలి. పేకాట, మట్కా ఆడితే సంబంధిత పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే వికారాబాద్ మర్పల్లిలోని ఓ గెస్ట్ హౌస్ లో పేకాట నడుపుతున్న ప్రభాకర్ సాఠే, రఫిక్ లకు ఐజీ సత్యనారాయణ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. రఫీపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేశారు. ఇదిలావుంటే బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఐజీ సత్యనారాయణ అన్నారు. ఈ క్రమంలో వికారాబాద్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పై వేటు వేశారు. సీఐ నాగరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మైనర్ బాలికపై లైంగికదాడికి పాల్పడిన కేసులో విచారణలో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడిన జోగిపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ.నాగరాజుపై సస్పెన్షన్ వేటు పడింది.

# 20 లక్షల మందికి రుణమాఫీ అందలేదు

(మొదటిపేజీ తరువాయి)

రాబందు ప్రభుత్వం ఉంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని, రేవంత్ అసమర్థత ధాన్యం దాతలకు కోలుకోలేని శాపమని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఒకవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని మాయమాటలు చెప్పి.. మరోవైపు 10 నెలల తర్వాత కూడా 20 లక్షల మందిని మోసం చేశారని మండిపడ్డారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి ?? అని ప్రశ్నించారు. అధికారిక లెక్కల ప్రకారమే.. 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో ?? అని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదు.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోని శాపం అని ట్విటర్ వేదికగా సీఎం పై మండిపడ్డారు.

# మరో 20 లక్షల మందికి త్వరలోనే రుణమాఫీ

(మొదటిపేజీ తరువాయి)

ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దు అని కోరారు. అలాగే, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. 25 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. మరో 25 వేల కోట్లు రైతుల ఖాతాలోకి రావాల్సినవి ఉన్నాయి.. మరో 20 లక్షల మంది రైతులకు త్వరలో రైతు రుణ మాఫీ డబ్బులు జమ చేస్తామని ఆయన చెప్పుకొచ్చారు. రుణ మాఫీ పూర్తి చేసి రైతు భరోసా ప్రారంభిస్తామని తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.అలాగే, భారతదేశంలో ఎక్కువ పంటలను సాగు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. మన రాష్ట్రంలో ఒక కోటి 45 లక్షల టన్నుల వరి ధాన్యం పండిస్తున్నాం.. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా సీఎం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నాడు.. ఈ సీజన్లో రైతులు ఎక్కువగా సన్న ధాన్యాన్ని పండించారు.. 500 రూపాయలు అదనంగా ఇచ్చి సన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన పాత్ర పోషించారు అని తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. భవిష్యత్ లో కాంగ్రెస్ కు మంచి భవిష్యత్ ఉండాలనే మహేష్ కు పీసీసీ పదవి ఇచ్చింది.. రాష్ట్రంలో ఈ సీజన్ లో కోటి 43 లక్షల టన్నుల ధాన్యం పండుతుంది.. దేశంలోనే ఇది అత్యధిక దిగుబడి.. రైతులు ఎన్ని సన్నాలు పండించిన 500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తాం.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫాల్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పుకొచ్చారు.

# మూసీ ప్రక్షాళన ఎట్టి పరిస్థితుల్లో ఆగదు

(మొదటిపేజీ తరువాయి)

స్థిరమైన మౌళిక వసతుల నిర్మాణం, రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుంటున్నామని, గత పదేండ్ల తెలంగాణ విధ్వంసాన్ని సరిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలవైపు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న అర్బన్ కల్చర్‌కు అనుగుణంగా తెలంగాణలో కూడా పట్టణీకరణ జరగవలసిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అందుకోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భవిష్యత్ సవాళ్ళను ఎదుర్కొనేందుకు, అభివృద్ధికి బలమైన పునాదులు వేయడంతో పాటు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మార్చేసేందుకు అనేక మౌళిక సదుపాయాలను నిర్మిస్తున్నదని వివరించారు. హైదరాబాద్ దశ దిశను మార్చేందుకు తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పిన మంత్రి, అందులో భాగంగానే రోడ్లు, ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు, కొత్త లింక్ రోడ్లు నిర్మించడం వంటి కీలకమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నదని చెప్పారు. అంతేకాకుండా అర్బన్ ఏరియాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకున్నదని చెప్పిన మంత్రి, అందుకోసం ఎస్‌టీపీలు నిర్మించి మెరుగైన మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓఆర్ఆర్ పరిధిలో దాదాపు 40 శాతం జనాభా నివసిస్తుందని, ఇది 2028 నాటికి 50 శాతం దాటే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా పట్టణ విస్తరణ, మౌళిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ మంత్రుల బృందమంతా కలిసి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేసేందుకు స్పీడ్ (స్మార్ట్, ప్రొయాక్టివ్,ఎఫీషియంట్,ఎఫెక్టివ్ డెలివరీ) వంటి ప్రణాళికలతో 19 ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు కేటాయించడమే కాకుండా, ప్రపంచంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి అనేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వివరించారు.

# నేడు హర్యానా పోలింగ్..

**హర్యానా, అక్టోబర్ 4 :** దేశంలో నేడు మరో రసవత్తర పోరుకు హర్యానా రాష్ట్రం సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశ ప్రజల చూపు హర్యానాపై ఫోకస్ మళ్లింది. ఇక్కడ కాంగ్రెస్-బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఒకే విడతలో సెప్టెంబర్ 5(శనివారం) పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తీసుకుని పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటున్నారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. హర్యానాలో కాంగ్రెస్-బీజేపీ పోటాపోటీగా ప్రచారం చేశాయి. మరొకసారి అధికారం కోసం బీజేపీ కృషి చేయగా.. అధికారం ఛేజిక్కించుకోవాలని కాంగ్రెస్ శాయశక్తులా ప్రయత్నం చేసింది. అలాగే ఆప్ కూడా కొన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. కొన్ని స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రభావం చూపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ, అమిత్ షా, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే లాంటి ముఖ్యమైన నేతలంతా ప్రచారంలో దూసుకుపోయారు. రెండు పార్టీలు కూడా మాటల తూటాలు పేల్చుకున్నారు. ఇక భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ ఎన్నికల బరిలోకి దిగారు. కాంగ్రెస్ నుంచి జులానా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నిలబడ్డారు. ఇక హర్యానా ఎన్నికలు ముగియగానే ఎగ్జిట్స్ పోల్స్ విడుదల కానున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో మూడు విడతలుగా పోలింగ్ జరిగింది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న ప్రశాంతంగా ఓటింగ్ ముగిసింది. ఇక్కడ భారీగానే ఓటింగ్ నమోదైంది. శనివారం సాయంత్రం 5 గంటల తర్వాత హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. మరీ ఈసారి ప్రజలు ఎవరికీ అధికారం కట్టబెట్టనున్నారో చూడాలి.

# ధరణి పోర్టల్ రద్దు.. త్వరలో కొత్త చట్టం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** ధరణి పోర్టల్ ను రద్దు చేసి త్వరలో ఆర్ఓఆర్ చట్టం తీసుకు వస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.ఈ నెలాఖరులోగా అమల్లోకి తెస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రూపొందించాం.. ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటాం.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్స్ ను గాలికి వదిలేసింది.. పూర్తైన ఇండ్లను దసరా లోపు పేద ప్రజలకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. ఇక, వెంటనే మరమ్మత్తులు మౌలిక వసతులు కల్పిస్తాం.. ప్రతి నియోజకవర్గానికి 3500 నుంచి 4 వేల ఇండ్లు మంజూరు.. ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈనెల 7వ తేదీత ప్రజా ప్రభుత్వం ఏర్పాడి 10 నెలలు పూర్తి అవుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 10 నెలల్లో ప్రజలు కోరుకున్న వాటిని సాధించలేక పోయాం.. రాబోయే రోజుల్లో తెల్ల రేషన్ కార్డు సహా అన్ని పథకాలకు స్మార్ట్ కార్డుతో అనుసంధానం చేస్తాం.. ఈ దసరా లోపు స్మార్ట్ కార్డులు ఇస్తాం.. అర్హతలను బట్టి స్మార్ట్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. రాబోయే నాలుగేళ్లలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన ప్రతి పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు. జనవరి నుంచి ఆసరా పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తాం.. రుణ మాఫీ కానీ రైతులకు 13 వేల కోట్ల రూపాయలతో త్వరలో విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. ప్రతిపక్షాలు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు.. 10 ఏళ్లలో బీఆర్ఎస్ రైతులకు ఇచ్చింది 15 వేల కోట్లు మాత్రమే.. ప్రతిపక్ష పార్టీలు పోరం బోకు మాటలు మాట్లాడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు.



# జీవో నెంబర్ 99పై స్టే విధించాలి

## హైడ్రాపై హైకోర్టుకు కేఏపాల్

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. జీవో నెంబర్ 99పై స్టే విధించాలంటూ ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరుగగా.. హైడ్రా కూల్చివేతలు తక్షణమే ఆపేయాలని పాల్ వాదనలు వినిపించారు. అయితే ఇప్పటికిప్పుడు కూల్చివేతలు ఆపలేమని న్యాయస్థానం వెల్లడించింది. హైడ్రా కు చట్టబద్ధత కల్పించిన తరువాతే యాక్షన్ మొదలు పెట్టాలని పార్టీ ఇన్ పర్సన్‌గా కేఏ పాల్ వాదనలు వినిపించారు. అక్రమ కట్టడాలు కూల్చివేతలకు 30 రోజులు ముందే నోటీసులు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వాదనలు విన్న హైకోర్టు.. ప్రతివాదులుగా హైడ్రా, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ ధాఖలు చేయాలని హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది.



# తెలంగాణలో రెండ్రోజులు వానలు

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. శనివారం నిజామాబాద్, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేసింది. హైదరాబాద్లో రెండ్రోజుల పాటు మబ్బు పట్టి ఉంటుందని, మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. పొద్దున ఎండ.. సాయంత్రం వానరాష్ట్రంలో పొద్దునంతా ఎండ కొట్టగా.. సాయం త్రం కాగానే ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ సిటీ సహా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. గురువారం నల్గొండ, నాగర్కర్నూల్ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, మెదక్, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షం పడింది. అత్యధికంగా నాగర్కర్నూల్ జిల్లా వెల్దూరులో 8.4 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో 7 సెంటీ మీటర్లు, ఎర్రారంలో 6.7, కోదండాపురంలో 6.3, నిర్మల్ జిల్లా అబ్దుల్లాపూర్లో 6.1, నల్గొండ జిల్లా చలకుర్తిలో 5 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ సిటీలో పలు చోట్ల మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. అంబర్పేటలో 2.3 సెంటీమీటర్లు, కంచన్బాగ్లో 2.1, ఆస్మాన్ఘర్లో 1.9, చంపాపేట్లో 1.9, హిమాయత్నగర్లో 1.7, ఎల్బీనగర్లో 1.4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం రికార్డయ్యింది. కాగా, ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో 40.9 డిగ్రీలు, సూర్యాపేట జిల్లాలో 40.6, కామారెడ్డి 40.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు

## పలు మార్గాల్లో రైళ్లను నడపడానికి ప్రణాళిక సిద్ధం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 :** భారత్‌లో హైడ్రోజన్‌తో నడిచే రైళ్లు త్వరలో పట్టాలెక్కనుంది. ఈ క్రమంలో.. జర్మనీకి చెందిన రైలు భద్రతకు సంబంధించి సేఫ్టీ ఆడిట్ నిర్వహించనుంది. ఈ రైలు ట్రయల్ రన్ డిసెంబర్ 2024లో ప్రారంభమవుతుందని సమాచారం. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ కూడా ఈ జాబితాలో చేరనుంది. హైడ్రోజన్ రైలు ఒక్క యూనిట్ ఖరీదు రూ.10 కోట్లకు పైగా ఉంటుంది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. రైల్వే మొదట 35 రైళ్లను నడపనుంది. ఒక్కో రైలుకు రూ.80 కోట్లు ఖర్చవుతుంది. దీని గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సిద్ధం చేయడానికి రూ.70 కోట్లు వెచ్చించనున్నారు. సిస్టమ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ బ్యాటరీ, రెండు ఇంధన యూనిట్లను విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ రైలును మొదట జింద్-సోనిపట్ సెక్షన్‌లో నడపనున్నట్లు సమాచారం. హర్యానాలోని రైళ్లకు హైడ్రోజన్ జింద్‌లో ఉన్న 1 పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్ నుండి అందించబడుతుంది. ఇక్కడ ప్రతిరోజూ దాదాపు 430 కిలోల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. 3000 కిలోల హైడ్రోజన్ నిల్వ సామర్థ్యం కూడా ఉంటుంది. హైడ్రోజన్ రైలు హైడ్రోజన్ ఇంధనంతో నడుస్తుంది. ఇందులో ఇంజన్ స్థానంలో హైడ్రోజన్ ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఈ రైళ్లు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ లేదా పార్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారకాలను విడుదల చేయవు. దీని వల్ల కాలుష్యం ఉండదు. హైడ్రోజన్ ఇంధన కణాల సహాయంతో, హైడ్రోజన్ ఇంధనాన్ని ఉపయోగించి విద్యుత్తు ఉత్పత్తి చేయబడుతుంది. ఈ రైలును హైడ్రైల్ అని కూడా అంటారు. ఈ రైలులో నాలుగు కోచ్‌లు ఉండనున్నట్లు తెలుస్తోంది. నీలగిరి మౌంటైన్ రైల్వే, డార్జిలింగ్ హిమాలయన్, కల్కా సిమ్లా రైల్వే, కాంగ్రా వ్యాలీ, బిల్మోరా వాఘై మరియు మార్వార్ దేవ్‌గర్ మదారియా మార్గాల్లో ఈ రైలును నడపడానికి ప్రణాళిక ఉంది. ఈ రైలు గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఈ రైలు కారుపాతల, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో సిద్ధమవుతోంది. డీజిల్ రైలుతో పోలిస్తే ఈ రైలు నడపడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే.. పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. గ్రీన్ హైడ్రోజన్ కిలోకు దాదాపు రూ.492 ఉంటుంది. ఈ రైలు నిర్వహణ డీజిల్ రైలు కంటే 27 శాతం ఖర్చుతో కూడుకున్నదని నిపుణులు చెబుతున్నారు. ఫ్రెంచి కంపెనీ తొలిసారిగా హైడ్రోజన్ రైలును సిద్ధం చేసింది. 2018 నుంచి అక్కడ హైడ్రోజన్ రైలు నడుస్తోంది.

# ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, అక్టోబర్ 4 :** బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం..కేసీఆర్‌ది నిర్మాణాత్మక ఆలోచన, కాంగ్రెస్ పార్టీది కూలగొట్టే అరాచక పాలన అని సూర్యాపేట మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ సభ్యత్వ బీమా, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు), ఎల్‌వోసీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇల్లు ఇస్తారని నమ్మి ఓట్లేస్తే ఉన్న ఇల్లు కూలగొట్టే పరిస్థితి దాపురించిందన్నారు. రైతు భరోసా లేదు, ఉన్న రైతుబంధు ఇస్తలేరు. అభివృద్ధి చేతకాకనే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. హామీలను గలికొదిలేసి అభివృద్ధిని ఆటకెక్కించారు. ప్రజల సమస్యలు పట్టకపోగా.. వాళ్లే ఇబ్బందులకు గురిచేస్తున్నారు.. అభివృద్ధి చేసిందెవరో, ఆగం చేస్తున్నదెవ రో ప్రజలంతా గమనిస్తున్నరు. హంస పాలను, నీళ్లను వేరు చేసినట్లు ప్రజలే మంచి, చెడు నిర్ణయిస్తారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కా పాడుకుంటున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నన్నారు. పార్టీ సభ్యత్వ బీమాతో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## 23 మంది మావోయిస్టులు మృతి

**ఛత్తీస్‌గఢ్, అక్టోబర్ 4 :** ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. నారాయణ్‌పూర్ - దంతెవాడ సరిహద్దుల్లో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 23 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తాజాగా వెల్లడించారు. బస్తర్ రేంజ్‌లోని దంతెవాడ, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దుల్లో ఉండే అబూజ్‌మడ్ దండకారణ్యంలో మావోయిస్టులు నక్కి ఉన్నట్లు పోలీసులకు ముందుగా సమాచారం అందింది. దీంతో భద్రతా సిబ్బంది ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోలు కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన సిబ్బంది ఎదురు కాల్పులకు దిగి.. 23 మంది మావోలను మట్టుబెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలం నుంచి భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది.



# సోయాకు ప్రభుత్వమే బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలి

## ఎంఎస్‌పీ ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయా పంటను ఎంఎస్‌పీ ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి పంటను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో మంత్రుల రివ్యూ మీటింగ్ ఉన్న విషయాన్ని ఈ రోజే తెలపడంతో మీటింగ్ వెళ్లలేని పరిస్థితి కల్పించారన్నారు. దీంతో సోయా కొనుగోలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి అనుకున్న డిమాండ్లను మీడియా ద్వారా ఎమ్మెల్యే తెలియజేశారు. మిగతా పంటను అమ్ముకోవాలంటే రైతులు మళ్లీ ప్రైవేట్ వ్యాపారుల చుట్టూ తిరిగి క్వింటాలుకు 4,300 రూపాయలకే అమ్ముకోవాలా? అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో 1,30,000 ఎకరాలలో సోయా పంట పండుతుంది (కామారెడ్డి 90 వేలు,నిజామాబాద్ 40 వేలు ఎకరాలు) మీడియా ద్వారా ప్రభుత్వానికి, జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులకు డిమాండ్ చేస్తున్న..ఎకరానికి 6 కిలోల సీలింగ్ లేకుండా పండిన మొత్తం సోయాపంటను కొనుగోలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ధర కంటే అదనంగా 500 బోనస్ ఇచ్చి క్వింటాలుకు 5,392 రూపాయలు చెల్లించాలి. లేదంటే రైతుల పక్షాన పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు.



# నేడు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** నేడు ఉ"9.00 గం"ల నుండి సా" 5.00 గం"ల వరకు గోదావరిఖని చౌరస్తానందు నిరసన దీక్ష సింగరేణి ఉద్యోగులకు 2023-2024 సంవత్సరంలో సంస్థ మొత్తంగా రూ.4,701 కోట్ల నికర లాభం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ పెట్టుబడులకు రూ.2.289 కోట్లు కేటాయించగా మిగిలిన రూ.2,412 కోట్లు. ఇందులో 33% అనగా రూ.796 కోట్లను కార్మికులకు బోనస్ గా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16.9% మాత్రమే 41,387 సింగరేణి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని తెలిపారు. 2022-2023 సంవత్సరంలో నికర మొత్తం లాభం రూ.2.222 కోట్ల లాభం రాగా ఇందులో 32% రూ.711 కోట్ల రూపాయలను బోనస్ గా ప్రకటించినారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ"శ్రీ" కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు. మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం. రాష్ట్ర అధ్యక్షులు గౌ"శ్రీ, మిర్యాల రాజి రెడ్డి గారు నిర్ణయంతో. 2023-2024 సంవత్సరంలో రూ.4.701 కోట్ల రూపాయల నుండి 33% ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని చౌరస్తాలోని భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయంతో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ"మిర్యాల రాజి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్. పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్. మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు , బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య. పెద్దపల్లి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ మరియు తెలంగాణ బొగ్గుగనీ కార్మిక సంఘం 11 డివిజన్లో సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు ఫిట్ కమిటీ నాయకులు టీబీజీకేస్ ముఖ్య నాయకులు సింగరేణి ఉద్యోగులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# కొండా సురేఖను వదిలే ప్రసక్తి లేదు

## అక్కినేని అఖిల్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, అక్టోబర్ 4 :** మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించారు నాగార్జున కొడుకు అక్కినేని అఖిల్. కొండా సురేఖ మాట్లాడిన మాటలు చాలా అసభ్యకరంగా, జుగుప్సాకరంగా, దారుణంగా ఉన్నాయి. మంత్రిగా, ప్రజా సేవకురాలిగా, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఆమె తన నైతిక బాధ్యతను మరచిపోయారు. ఆమె ప్రవర్తించిన తీరు సమాజానికి సిగ్గుచేటు, అలాగే క్షమించరానిది. ఆమె కారణంగా మేము అవమానింపడ్డాం. రాజకీయ యుద్ధంలో గెలవడానికి కొండా సురేఖ మాపై నిందలు వేసి మమ్మల్ని బలిపశువులను చేసింది. కుటుంబ సభ్యుడిగా, సినీ వర్గాల్లో సభ్యుడిగా నేను ఈ విషయంలో మౌనంగా ఉండను. ఇలాంటి వ్యక్తికి. మన సమాజంలో ఉండే హక్కు లేదు. ఆమె లాంటి వాళ్లకు ఇక్కడ చోటు లేదు. ఇది క్షమించరాని తప్పు. ఎట్టి పరిస్థితుల్లో ఈ విషయాన్ని వదిలిపెట్టేది లేదు' అని ఘాటుగా రియాక్ట్ అయ్యారు అఖిల్. కాగా అక్కినేని నాగార్జున ఫ్యామిలీ పై ఎంపీ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ లో కలకలం రేపాయి. సమంత నాగ చైతన్య విడాకుల వ్యవహారంపై సదరు మంత్రి చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు నాగార్జునకు మద్దతుగా నిలిచారు. సమంత, ప్రకాశ్ రాజ్, చిరంజీవి, అమల, ఎన్‌టీఆర్, నాని, అల్లు అర్జున్, చిరంజీవి, నాగ చైతన్య, ఖుష్బూ, ఆర్జీవీ, రామ్ చరణ్, మహేశ్ బాబు కొండా సురేఖను గౌరవప్రదమైన స్తానంలో ఉన్నప్పుడు ఎలా ఉండాలో తెల్సుకోవాలని హెచ్చరించారు. కాగా నాగార్జున భార్య అక్కినేని అమల కాస్త ఘాటుగా రియాక్ట్ అయ్యారు, సదరు మంత్రిపై చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని సూచించారు.



# యూట్యూబర్ హర్ష సాయిపై మరో ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** యూట్యూబర్ హర్ష సాయి పై మరో ఫిర్యాదు నమోదు అయింది. తనపై ట్రోలింగ్ చేయిస్తున్నాడని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు హర్ష సాయి బాధితురాలు ఫిర్యాదు చేసింది.ట్రోలింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ట్రోలింగ్ స్క్రీన్ షాట్లను పోలీసులకు ఇచ్చింది బాధితురాలు. అత్యాచార బాధితురాలైన తనపై హర్షసాయి ఉద్దేశపూర్వకంగా ట్రోలింగ్? చేయిస్తున్నాడని బాధితురాలు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై ఈ విధంగా సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్? చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆమె కోరారు. తనపై జరుగుతున్న ట్రోలింగ్?పై పలు స్క్రీన్? షాట్లు సైతం ఆమె పోలీసులకు సమర్పించారు. బాధితురాలి ఫిర్యాదుతో మరో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల అదే బాధితురాలు హర్షసాయి తనపై లైంగిక దాడికి పాల్పడి, బెదిరింపులకు దిగుతున్నాడని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారనే సంగతి తెలిసిందే. దీనిపై దర్యాప్తు కొనసాగుతుండగా, ట్రోలింగ్? వ్యవహారంపై మరో ఫిర్యాదు రావడం గమనార్హం.

# అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 :** ముఖ్యమంత్రి పదవికి గత నెలలో రాజీనామా చేసిన 'ఆప్' జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తన అధికారిక నివాసమైన నార్త్ ఢిల్లీ సివిల్?లైన్స్‌లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ రెసిడెన్స్‌ను శుక్రవారంనాడు ఖాళీ చేశారు. లుటియంస్ జోన్‌కు ఆయన మకాం మారుస్తున్నారు. ఆయన అధికారిక నివాసానికి ఉదయం రెండు మినీ ట్రక్కులు చేరుకోవడంతో షిఫ్టింగ్ ప్రక్రియ మొదలైంది. కేజ్రీవాల్, ఆయన భార్య సునిత కేజ్రీవాల్, కుమారుడు ఒక కారులోనూ, ఆయన తల్లిదండ్రులు, కుమార్తె మరో కారులోనూ బయలుదేరారు. మండి హౌస్ సమీపంలోని ఫరోజ్‌షా రోడ్డులో ఉన్న పంజాబ్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిట్టల్ అధికారిక నివాసంలో కేజ్రీవాల్ కుటుంబ సభ్యులు ఉండనున్నారు. ఈ బంగ్లా రవిశంకర్ శుక్లా లేన్‌లోని ఆప్ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఉంది.కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన 2015 నుంచి సివిల్‌లైన్స్‌లోని 6, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డు నివాసంలోనే ఉంటున్నారు. సీఎంగా రాజీనామా చేసిన తర్వాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తన నివాసాన్ని కేజ్రీవాల్ ఎంచుకోవడంపై 'ఆప్' ఎంపీ మిట్టల్ ఒక వీడియో సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ రాజీనామా చేసినప్పుడు ఆయనకు ఉండటానికి ఇల్లు లేదనే విషయం తెలిసి ఢిల్లీలోని తన నివాసానికి గెస్ట్‌గా రావాలని తాను కోరానని చెప్పారు. తన అభ్యర్థనకు కేజ్రీవాల్ ఆమోదం తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాగా, కేజ్రీవాల్ ఖాళీచేసిన అధికారిక బంగ్లాలోకి ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి వెళ్తారా లేదా అనే దానిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రిగా అతిషి బాధ్యతలు చేపట్టినా, ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ కూర్చున్న కూర్చీలో ఆమె కూర్చోవడం లేదు. ఆ పక్కనే మరో కుర్చీలో కూర్చిన ఆమె బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతిషి ఇల్లు మారతారా లేదా అనేది సందేహంగానే ఉందంటున్నారు.

# తెలంగాణకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భారీ విరాళం

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** వరద బాధితుల సహాయార్థం తెలంగాణ సీఎం సహాయ నిధికి బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూ.1,01,75,000 విరాళం అందించింది. అసోసియేషన్ ప్రతినిధులు నర్సింహారెడ్డి, సురేందర్ పాటు ఇతర ముఖ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ ను కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం కార్యక్రమాలకు అండగా విరాళం అందించినందుకు వారిని సీఎం అభినందించారు.




ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శుక్రవారం వినాయక నగర్ బస్తీకి చెందిన దేశెట్టి శ్రీనివాస్ సాగర్ అనే వ్యక్తికి చంద్రశేఖర్ పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఆయన వెంట రవి, శ్రీనివాస్ సీనియర్ నాయకులు గుంటి నాగేశ్ సాగర్, డీ.వెంకట్ స్వామి అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో పాటు ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘాల అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**- ఖైరతాబాద్, ప్రజానావ**

# పశ్చిమాసియా దెబ్బకు
# మార్కెట్ కుదేల్

- **భారీ నష్టాలతో ముగిసిన సూచీలు**
- **808 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్**



**ముంబై, అక్టోబర్ 4 :** పశ్చిమాసియాలో చోటుచేసుకున్న యుద్ధ వాతావరణం కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది. హిజ్బుల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత లెబనాన్–ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ప్రభావం మన మార్కెట్‌తో సహా అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఈ వారం వరుస నష్టాలను చవిచూడడంతో లక్షల కోట్లలో ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరిదాకా రెడ్‌లోనే ట్రేడ్ అయ్యాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 808 పాయింట్లు నష్టపోయి 81, 688 దగ్గర ముగియగా.. నిఫ్టీ 235 పాయింట్లు నష్టపోయి 25, 014 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ. 83.96 దగ్గర ముగిసింది. ఎన్ఎస్ఈలో ఎం అండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బీపీసీఎల్, ఏషియన్ పెయింట్స్ టాప్ లూజర్‌గా ఉండగా.. ఇన్ఫోసిస్, ఓఎన్‌జీసీ, టాటా మోటార్స్, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ మినహా అన్ని రంగాల్లో ఆటో, ఎఫ్ఎంసీజీ, రియల్టీ, పవర్, మీడియా, టెలికాం, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 1–2 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒక శాతం నష్టపోయాయి.



# సోయా మిల్క్ అమృతంతో సమానమే..!

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** సోయా పాలు పూర్తిగా మొక్కల నుంచి లభించే ప్రోటీన్. శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన అమినో యాసిడ్స్ ఈ పాలలో ఉంటాయి. సోయా పాలలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ పాలలో కాల్షియం, పొటాషియంలు పుష్కలంగా ఉంటాయి. సోయా పాలలో కొలస్ట్రాల్ అసలు ఉండదు. అలాగే శాచురేటెడ్ ఫ్యాట్స్ కూడా చాలా తక్కువగా ఉంటాయి. సోయా పాలు తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అండాశయానికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల అలెర్జీ, ఇతర చర్మ సమస్యలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉందంటున్నారు. ఇందులో ఈస్ట్రోజెన్ అధిక పరిమాణంలో లభిస్తుంది. ఇది శరీరంలో హార్మోన్లను పెంచేందుకు సహాయపడుతుం ది. కాబట్టి అతిగా ఈ పాలను తాగొద్దు. మోనోపాజ్ సమయంలో చాలా మంది మహిళలు బోలు ఎముక వ్యాధికి గురవుతారు. సోయా పాలు తాగడం వల్ల ఆ సమస్య రాకుండా ఉంటుంది. సోయా పాలలో కొవ్వులు తక్కువ. ప్రోటీన్లు, ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి సోయా పాలు మంచి ఆహారం. జుట్టు పెరుగుదలకు సోయా పాలు చాలా ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదులకు అవసరమయ్యే ప్రోటీన్లను సోయా పాలు కలిగి ఉంటాయి. సోయా పాలలోని కొన్ని సమ్మేళనాలు చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తాయి. అలాగే చర్మాన్ని తేమగా ఉంచుతాయి. చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. కాల్షియం శాతం ఎక్కువగా ఉండే సోయా పాలను క్రమం తప్పకుండా తాగితే ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్ పాలు ప్రతి రోజూ తాగితే శరీరంలో హిమోగ్లోబిన్‌ను పెంచుతాయి. ఇందులో ఫైబర్ వంటి మినరల్స్ పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి సులభంగా రక్తహీనత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతే కాకుండా సోయా మిల్క్ తాగడం వల్ల బరువు నిర్వహణ, మధుమేహం, చర్మానికి కూడా మేలు జరుగుతుంది. ఇందులో విటమిన్ బి12 అధిక పరిమాణంలో లభిస్తుంది. కాబట్టి ఈ పాలను ప్రతి రోజూ తాగడం వల్ల శరీర బలహీనత సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా శరీరం శక్తవంతంగా తయారవుతుంది. బరువు తగ్గాలనుకుంటే సోయాబీన్ పాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా లభిస్తాయి.

## నా ఫామ్ హౌజ్ పక్కనే
## సబితా, పొంగులేటి ఫామ్‌హౌజ్‌లు

- **నా ఫామ్ హౌజ్ రూల్స్ ప్రకారం ఉంది**
- **రూల్ ప్రకారం లేదంటే నేనే దగ్గర ఉండి కూల్చివేస్తా**
- **తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 4 :** సబితా ఇంద్రారెడ్డికి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇద్దరికి నా ఫామ్ హౌజ్ పక్కనే ఫామ్ హౌజ్ లు ఉన్నాయని తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్, హరీష్, సబితా ఇంద్రారెడ్డికి చెప్పేది ఒకటే.. నా ఫామ్ హౌజ్ రూల్స్ ప్రకారం ఉందన్నారు. రూల్ ప్రకారం లేదంటే నేనే దగ్గర ఉండి కూల్చివేస్తా అన్నారు. ప్రతీ సారి నా పేరు తీసుకుని విమర్శలు చేస్తున్నారు. నేను మంత్రిగా పని చేసిన.. భాద్యత ఉన్న వ్యక్తిని అని గుర్తు చేశారు. నిబంధనల మేరకే ఫామ్ హౌజ్ ఉందని అధికారులు నాకు నివేదిక ఇచ్చారన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో నా ఫామ్ హౌజ్ నిర్మాణం చేయలేదన్నారు. రింగ్ రోడ్డు మీద నుంచి చూస్తే గుట్టల మీద ఉంటది. నీళ్ళు ఉన్నట్లు కనిపిస్తోందని క్లారిటీ ఇచ్చారు. నా ఫామ్ హౌజ్ 20 ఏళ్ల క్రితం కట్టామన్నారు. 111 జీవో సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదన్నారు. అధికారుల నుంచి నాకు ఎలాంటి నోటీసులు రాలేదన్నారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌజ్ కు పర్మిషన్ ఉందా? లేదా ? నాకు తెలియదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫామ్ ఉంటే కూల్చి వేయాల్సిందే అన్నారు. సబితా ఇంద్రారెడ్డికి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇద్దరికి నా ఫామ్ హౌజ్ పక్కనే ఫామ్ హౌజ్ లు ఉన్నాయని తెలిపారు. నిన్న తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్‌గా పట్నం మహేందర్‌రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్నం మహేందర్‌రెడ్డి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కాగా తాను చీఫ్ విప్‌గా నియమించిన సందర్భంగా రేవంత్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశానని పట్నం స్పష్టంచేశారు. అంతేకాకుండా.. బొకే అందించి, శాలువాతో సన్మానించి, ఆయనకు ధన్యవాదాలు తెలియజేశానని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.



## రెండో అత్యంత సంపన్నుడిగా జుకర్‌బర్గ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4 :** ప్రస్తుతం ప్రపంచంలో రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఎందుకంటే తాజాగా మార్క్ జుకర్‌బర్గ్ తొలిసారిగా ప్రపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడిగా అవతరించారు. ఈ క్రమంలో సంపద పరంగా జుకర్ బర్గ్.. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్‌ను వెనక్కినెట్టడం విశేషం. మెటా ప్లాట్‌ఫాం షేర్లలో నిరంతర పెరుగుదల కారణంగా ఈ ఘనతను సాధించారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం జుకర్‌బర్గ్ నికర విలువ గురువారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 206.2 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల సంపద పరంగా అమెజాన్ బెజోస్ కంటే 1.1 బిలియన్లు ఎక్కువ పెరిగింది. ఇప్పుడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మాత్రమే అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన సంపద జుకర్‌బర్గ్ కంటే దాదాపు 50 బిలియన్ డాలర్లు ఎక్కువ. మెటా తన ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడటానికి దాని కృత్రిమ మేధస్సు పెట్టుబడులను దాని విక్రయాల వృద్ధికి ఒక కారణంగా పేర్కొంది. ఫిబ్రవరి 2022లో గోప్యతా మార్పుల కారణంగా 10 బిలియన్ల ఆదాయ నష్టాన్ని చవిచూసినట్లు తెలిపింది. రెండో త్రైమాసిక అమ్మకాల గురించి గణాంకాల కంటే మెరుగ్గా నివేదికలు వచ్చిన నేపథ్యంలో మెటా షేర్లు 23% పెరిగాయి. దీంతో గురువారం కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 582.77 డాలర్ల వద్ద ముగిశాయి. డేటా సెంటర్‌లు, కంప్యూటింగ్ పవర్‌పై మెటా భారీగా ఖర్చు చేసింది. ఈ విషయంలో జుకర్‌బర్గ్ రేసులో ముందంజ వేయడానికి కృషి చేస్తున్నాడని చెప్పవచ్చు. ఈ క్రమంలో కంపెనీ దీర్ఘకాలిక ప్రాజెక్టులపై కూడా పని చేస్తుంది. వీటిలో ఓరియన్ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్ కూడా ఉన్నాయి. వీటిని కంపెనీ గత నెలలో ప్రకటించింది. వాల్ స్ట్రీట్ ఏడాది పొడవునా మెటాపై స్థిరంగా బుల్లిష్ ట్రెండ్ కొనసాగింది. విశ్లేషకుల అంచనాలను మించిన త్రైమాసిక ఆదాయాలను కంపెనీ నిలకడగా నివేదించింది. జూలైలో మెటా తన రెండవ త్రైమాసిక అమ్మకాలు 22% పెరిగి 39.07 బిలియన్లకు చేరుకున్నాయి. ఇది వరుసగా నాలుగో త్రైమాసికంలో 20% కంటే ఎక్కువ ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. కాలిఫోర్నియాకు చెందిన మెన్లో పార్క్ కంపెనీలో 13% వాటాను కలిగి ఉన్న జుకర్‌బర్గ్, ఈ ఏడాది ఇప్పటివరకు తన సంపదను 78 బిలియన్లను పెంచుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని 500 మంది ధనవంతులలో ఈ పెరుగుదలనే అత్యధికం కావడం విశేషం. దీంతో 40 ఏళ్ల జుకర్‌బర్గ్ ఈ ఏడాది సంపద సూచీలో నాలుగు స్థానాలు ఎగబాకారు. మెటాలో మార్క్ జుకర్‌బర్గ్‌కు 13% వాటా ఉంది.



## అనర్హతకు గురైన నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు
### బీఆర్ఎస్ నేత బాల్క సుమన్

**హైదరాబాద్, అక్టోబర్ 4 :** తెలంగాణలో ఉపఎన్నికల అంశం తరుచూ వినిపిస్తోంది. కొన్ని నియోజకవర్గాలకు ఉపఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ నేతలు పదే పదే చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ అయిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో బైపోల్స్ జరుగుతాయనేది గులాబీ నేతల మాట. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయమని అంటున్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. తాజాగా చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## కాంగోలో పడవ బోల్తా
### ఘటనలో 78 మంది మృతి

**కాంగో, అక్టోబర్ 4 :** మధ్య ఆఫ్రికా దేశమైన కాంగోలోని తూర్పు ప్రాంతంలోని కివు సరస్సులో గురువారం వందలాది మంది ప్రయాణికులతో వెళ్తున్న పడవ బోల్తా పడడంతో 78 మంది మరణించారు. ఈ మేరకు స్థానిక అధికారి ఒకరు సమాచారం అందించారు. ఘటన సమయంలో 278 మంది ఉన్నారని.. దక్షిణ కివు ప్రావిన్స్ గవర్నర్ జీన్–జాక్వెస్ పురుస్సీ తెలిపారు. ఘటనలో 78 మంది మరణించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. అంతకుముందు, బోటులో దాని సామర్థ్యం కంటే ఎక్కువ మంది ప్రయాణికులు ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కిటుకు రేవుకు కొన్ని మీటర్ల దూరంలో పడవ మునిగిపోయింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా నుండి ఉత్తర కివు ప్రావిన్స్‌లోని గోమాకు పడవ ప్రయాణిస్తుండగా ఈ ఘటన జరిగింది. ఇదివరకు జూన్‌లో రాజధాని కిన్షాసా సమీపంలో ఫెర్రీ మునిగిపోవడంతో 80 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజానావ, ఉట్నూర్ :**

ఇటీవలే ఉట్నూర్ గ్రామ పంచాయతీ శాంతి నగర్ కి చెందిన సంపంగి శీను జగిత్యాల లో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మరణించారు. విషయం తెలుసుకున్న దుర్వ మహేష్ అయన కుటుంబానికి తన వంతుగా నెలకు సరిపడా బియ్యం , కిరాణా వస్తువులు అందజేశారు . అదేవిధంగా ఎ కష్టం వచ్చిన నేను ఉన్న మీ వెంట అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ప్రజానావ, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా లోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు, దస్నాపూర్ లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని, ఇంటి యజమానురాలిగా మహిళ పేరు నమోదు చేసి తర్వాత కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కుటుంబం గ్రూప్ ఫోటోను తీసుకోవా లని, మరణించిన వారు, శాశ్వతంగా వెళ్లి పోయిన వారి పేర్లను తొలగించి, జాబితా లో లేని వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఉమ్మడి కుటుంబం వివాహం జరిగి వేరువేరుగా నివాసం ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కొరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డులలో సర్వే నిర్వహించి ఈ నెల 9 వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని అధికారులు ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సర్వే బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి




**ప్రజానావ, నేరడిగొండ:**

ఎమ్మెల్సి ఎన్నికలో ఓటు వేసేందుకు పట్టభద్రులు తమ ఓటు నమోదు కోసం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఎం ఎ. కలీమ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడాతూ మండలంలోని పట్టభద్రులు ఇట్టి అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిగ్రీ అర్హత కల్గిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఫారం నంబర్ 18,19 నింపి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

# సమాజంలో సేవా భావంతో మెలగాలి

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

**ప్రజానావ, నేరడిగొండ :** సమాజంలో ప్రతి ఒక్కరు సేవాభావంతో మెలగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుంటాల గ్రామంలో శ్రీ జగదాంబ దేవి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి రూ. 43 లక్షలతో భూమి పూజ చేసి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ బంజారా సంప్రదాయ పూజలు చేశారు. మండలంలోని చిన్న బుగ్గారం గ్రామంలో శ్రీ జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద నిర్మాణానికి రూ.12 లక్షలతో మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడువాలని, అప్పుడే మనసుకు ప్రశాంతత కలుగుతుందని అన్నారు.





## డిజిటల్ కార్డుల సర్వేలో తప్పులు దొర్లకుండ చూసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్శి షా**

**ప్రజానావ, ఆదిలాబాద్ :**

డిజిటల్ కార్డుల సర్వేలో తప్పులు దొర్లకుండ చూసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన ఏజెన్సీ లలో అదిలాబాద్ రూరల్ లోహారా, గుడిహత్నూర్ మండలంలో గోండు హార్కా పూర్,ఇచ్చోడ మండలంలోని ఆడేగాం బి, మునిసిపాలిటీ లోని 21 వ వార్డు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ల జారీ కై పైలెట్ ప్రాజెక్టులో భాగంగా శుక్రవారం గుడిహత్నూర్ మండలం గోండు హర్కాపూర్ గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ రాజర్షి షా. సందర్శించి పరిశీలించారు. అదేవిదంగా గుడిహత్నూర్ మండలంలోని గోండు హర్కాపూర్ గ్రామంలో రెండవ రోజు నిర్వహిస్తున్న డిజిటల్ కార్డ్ ల జారీ కై పైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాం క్రింద చేపడుతున్న ఇంటింటి సర్వేలో కలెక్టర్ సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాంలో ప్రతీ కుటుంబానికి సంబందించిన అందరి వివరాలు తప్పులు లేకుండా ఇచ్చిన ఫార్మట్ లో పూరించాలని సూచించారు. ఇంటి యజమానిగా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని అన్నారు. అనంతరం మొబైల్ ఫోన్ లో ఫొటో తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ కవిత రెడ్డి, ఎంపిడిఓ,సిబ్బంది,తదితరులు ఉన్నారు.



## వేగవంతంగా నూతన రోడ్డు నిర్మాణం

**ప్రజానావ, మందమర్రి :**

మందమరి మార్కెట్లోని నూతన రోడ్ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు రోడ్డు విస్తీర్ణం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన వారిలో నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, సొత్కు సుదర్శన్,పైడిమల్ల నర్సింగ్, అర్జున్, జావిద్, వెల్తురు శ్రీనివాస్, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ప్రజానావ, ఆసిఫాబాద్ :**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు, ఆసుపత్రి పరిసరాలు, భోజనశాల, వంటగది పరిశీలించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ రకాల అనారోగ్యం సమస్యలతో వచ్చే ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెదులుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని, మెనూ ప్రకారం రోగులకు మధ్యాహ్నం భోజనం అందించాలని తెలిపారు. వైద్య చికిత్సలకు అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. రోగులకు అందించే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా కూరగాయలు వినియోగించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందింది మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలు నిర్వహించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం రక్షణకు పటిష్టమైన ఏర్పాట్లు

**ప్రజానావ, ఆసిఫాబాద్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణకు ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం. గోదాము సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం గత పార్లమెంటు ఎన్నికలలో సాంకేతిక సమస్యలతో ఆగిపోయిన 1 బ్యాలెట్ యూనిట్, 10 వి. వి. ప్యాట్ లను మరమ్మతుల కొరకు ఈ. సి. ఎల్. హైదరాబాద్ కు పంపించడం జరుగుతుందన్నారు.

## బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలి



**కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా**

**ప్రజానావ,కాగజ్ నగర్ :**

బతుకమ్మ పండుగను మహిళలందరూ సంతోషంగా జరుపుకోవాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ మండలం కోయవాగు, చింత గూడ ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ నిమజ్జన స్థలాన్ని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతిలో లభించే పూలను దేవుడిగా కొలిచే సంప్రదాయ వేడుక బతుకమ్మ పండుగ అని, ఈ పండుగను మహిళలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని, ఇందుకు గాను పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఎస్. పి. ఎం. గ్రౌండ్, త్రిశూల్ పహాడ్ వద్ద దసరా పండుగ రోజున నిర్వహించనున్న రావణ దహనం చేయు స్థలాలను పరిశీలించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు వ్యాపారంలో స్థిరపడి ఆర్థిక అభివృద్ధి చెందాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యుమ్**

**ప్రజానావ,ఉట్నూర్:**

యువకులు వ్యాపారంలో స్థిరపడి ఆర్థిక అభివృద్ధి చెందాలని ఉట్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యుమ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ లోని మోమిన్ పుర లో తుమ్మా ధర్మారావు కు చెందిన కిరాణా దుకాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సైద్ ఇక్బాల్ , మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షుడు షైక్ అహ్మద్, మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షుడు షైక్ ఇమ్రాన్, నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# పంటలకు మద్దతు ధర ఎప్పుడు స్థిరంగా ఉండేలా చూడాలి



**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ప్రజానావ,ఆదిలాబాద్ ( నేరడిగొండ ) :**

రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర దొరకాలని అదేవిధంగా ధర స్థిరంగా ఎప్పుడూ ఉండేలా చూడాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ లో మార్క్ఫెడ్ ద్వారా సోయా కొనుగోలు కేంద్రాన్ని బీసీసీ బి చైర్మన్ అడ్డీ భోజ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి పంటను సిసిఐ ద్వారా సోయా పంటను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేయాలని కోరారు. సంవత్సరం కాలం పాటు పండించిన పంటలకు కనీస మత ధర ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ కి రైతులు ఎప్పుడు వచ్చినా అవగాహన కల్పించి చిన్నచిన్న విషయాలకు ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. పత్తి కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఇదివరకే పత్తి పంట కొనుగోలు విషయంలో జిల్లా అధికారులతో మార్కెట్ అధికారులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. త్వరలోనే పత్తి పంట కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వ విధివిధానాలతోనే మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని సూచించారు. కార్య క్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దయాకర్ , నాయకులు ఆకుల ప్రవీణ్, అశోక్ రెడ్డి, జోగు రవి, గొర్ల రాము, సోమా రవి, రాజేష్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# జర్నలిస్ట్ సురేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం



## ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ప్రజానావ, ఆసిఫాబాద్ ప్రతినిధి:**



ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి ఖరీఫ్ వరి ధాన్యము కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఐ. కె. పి., కార్మిక, రవాణా, బ్యాంక్ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, హక్ రిమూవర్, డిజిటల్ మైక్రో మీటర్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 34 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరం మేరకు అదనపు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్లు కొనుగోలు చేసేందుకు వేరువేరుగా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల నుండి సన్నరకం వడ్లు రాకుండా సరిహద్దు మండలాలలో తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే జిల్లాలు ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యం మేరకు కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఐ. కె. పి., ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పర్యవేక్షించాలని, జిల్లాలో సన్నరకం వడ్లు సాగు విస్తీర్ణం అధికంగా ఉందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధరలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను తప్పనిసరిగా రైతులకు చెల్లించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావలసిన ధాన్యం నాణ్యత పై పాటించవలసిన నిబంధనలను గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీం వర్ధంతి ఘనంగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ప్రజానావ, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

జిల్లాలోని జోడె ఘాట్ లో ఈనెల 17వ తేదీన జరగనున్న కొమురంభీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ఆదివాసి, గిరిజన సంఘాల నాయకులతో కలిసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు సంబంధించిన గోడ ప్రతులు, కరపత్రాలు, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహావీరుడు కొమురం భీమ్ అని అన్నారు. వర్ధంతి వేడుకల నిర్వహణలో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి, గిరిజన సంఘాల నాయకులు, వర్ధంతి వేడుకల ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం నిరంతరం పని కల్పించాలి

**హెచ్.ఎం.ఎస్.ఏరియావైస్ ప్రెసిడెంట్ జే. శ్రీనివాస్**

**ప్రజానావ, మందమర్రి :** సింగరేణి అధిక లాభాలు గడిస్తుందంటే దానికి కాంట్రాక్ట్ కార్మికుల కృషి ఎంతగానో ఉందని యాజమాన్యం వారికి ముందస్తు టెండర్ తో నిరంతరం పని కల్పించాలని హెచ్ ఎం ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆర్కేపీ లోని సి. ఎస్. పి. లో కాంట్రాక్ట్ కార్మికుల సమ స్యల్ని తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు టెండర్ టైం అయిపోవడంతో వెంటనే సింగరేణి యాజమాన్యం టెండర్ ద్వారా కార్మికులకు పని కల్పించకుండా ఆలస్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు మినిమం వేజెస్ కల్పించాలని, బోనస్ 8.33% ఇవ్వాలని యాజమాన్యంతో ఒప్పందం ఉన్నప్పటికిని కొంతమంది కాంట్రాక్టర్లు కార్మికులకు నెలనెల వేతనంతో బోనస్ ఇస్తున్నామని బోనస్ ఎగ్గొడు తున్నారని ఆయన కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కులు ఇప్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె శ్రీనివాస్ తో పాటు కార్మికులు ప్రవీణ్, కృష్ణమోహన్, సందీప్ , శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



- తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్
- ఆర్థిక ఇబ్బందులతో వాంకిడిలో జర్నలిస్టు ఆత్మహత్య

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :**



వాంకిడి మండలానికి చెందిన జర్నలిస్టు సురేష్ మృతి తీరని లోటు అని ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటా మని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు . శుక్రవారం ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డ సురేష్ మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఓదార్చి భరోస నిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు సురేష్ ఆత్మహత్యకు పాల్పడడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు . తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, టి యు డబ్ల్యూ జే నేత నగునూరి శేఖర్ సహాయ సహకారాలతో ఆయన కుటుంబానికి మీడియా అకాడమీ ద్వారా ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని తెలిపారు. మృతుని కుటుంబానికి కుటుంబానికి ఆదుకునే విధంగా జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తామన్నారు. సురేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

**ఆర్థిక సహాయం అందజేత**

జర్నలిస్టు సురేష్ అంతక్రియలకు ఆసిఫాబాద్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో రూపాయలు 10, 000 అంతక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని అతని భార్యకి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే నాయకులు దేవనూరి రమేష్ , తారు, రాధాకృష్ణ చారి, వారణాసి శ్రీనివాస్, సురేష్ చారి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రాజ్ కుమార్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఖలీల్ , సాయి, మోయిన్, సంతోష్, పాత్రికేయులు పాల్గొన్నారు.

**ఖిరిడీలో అంతక్రియలు..**

వాంకిడి మండలం ఖిరిడీ గ్రామంలో జర్నలిస్టు వద్దూరి సురేష్ అంతక్రియలు శుక్రవారం సాయంత్రం జరిగాయి. జర్నలిస్టు సురేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ , టీయూడబ్ల్యూజే 143 జిల్లా కన్వీనర్ రవి నాయక్ , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసెల కార్తీక్, పాత్రికేయులు తారు, రాధాకృష్ణ చారి, రాజ్ కుమార్ , మున్నా ఖాన్, తిరుపతి , వెంకటేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆయన భౌతికాయం వద్ద నివాళులు అర్పించారు.



## మార్కెట్ యార్డులో రైతులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ప్రజానావ, నేరడిగొండ ( బోథ్) :**

పంటలను విక్రయించేందుకు మార్కెట్ యార్డుకు వస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోయా కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవితో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా రైతులను శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని మార్కెట్ యార్డులో పంటను ప్రభుత్వానికి అందజేయాలని అన్నారు. ప్రభుత్వం ధర క్వింటాలుకు రూ. 4895/- ప్రకటించిందని అన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతుల కోసం అధికారులు నీళ్లు,భోజనం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్



రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు.శుక్రవారం బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మార్క్ఫెడ్ ద్వార సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి, ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో రైతాంగం సర్వతోముఖ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ముందుకు వెళుతుందన్నారు. దాంట్లో భాగంగానే రైతు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసి, మద్దతు ధరను అందించి, రైతాంగం ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతామని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో సకల సౌకర్యాలు కల్పిస్తామని, రైతులు తమ పంటని స్వేచ్ఛగా అమ్ముకొని మద్దతు ధర పొందాలని అన్నారు.దళారుల వద్దకు వెళ్లి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కధం ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది రైతు నాయకులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**జిల్లా కలెక్టర్ రాజర్శి షా**

**ప్రజానావ, ఆదిలాబాద్ ప్రతినిధి :**

నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం (నవభారత సాక్షరత ) న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసినడిప్యూటీ డైరెక్టర్ వయోజన విద్యా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం సమావేశంలో డిఆర్డిఓ పిడి సాయన్న, మేప్మ మమత,జిల్లా వైద్యాధికారి కృష్ణ, విద్యాశాఖ ద్వారా సుధాకర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్,సంబంధిత అధికారులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్లు పై బడిన నిరక్షరాస్యులను గుర్తించి ఐదు దశల్లో వారికి శిక్షణా నిచ్చి , అక్షరాస్యులుగా తీర్చిదిద్ది ఉపాధి పొందేలా చేయడమే ముఖ్య ఉద్దేశమన్నా రు. జిల్లాలో 18051 మంది లక్ష్యం కాగా ఇందులో పురుషులు 7220, స్త్రీలు 10,831 మంది ఉన్నారని, వాలంటరీ లర్నర్స్ వివరాలు 10 రోజుల్లో గుర్తించి ఎంపిక చేసిన వారికి ఒక రోజు శిక్షణా ఇవ్వాలన్నా రు. ఈ సందర్భంగా భోధనాభ్యాస సామగ్రిని సిద్ధం చేయడం జరుగుతుందని స్వయం సహాయక సంఘాలు,ఐకెపి మహిళలు, ఐసిడిఎస్ లబ్దిదారులు, మున్సిపాలిటీలో, ఉపాధి హామీ కూలీలకు ఇందులో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛందంగా స్థానిక వాలంటీర్ల ద్వార అమలు కానున్నదని , గ్రామంలోని ప్రభుత్వ పాఠ శాల ప్రధాన ఉపాధ్యా యుడు, ఇద్దరు ఉపాద్యా యుల సహకారంతో వాలంటీర్ల ద్వారా వయోజ నులకు సాయంత్రం వేళ లో అక్షరాస్యతను అందించనున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వారా విద్యార్థులను వాలంటీర్లుగా పనిచేయడానికి, డీఆర్డిఓ ద్వార ఎస్ హెచ్ జి సభ్యులు అక్షరాస్యత లేని మహిళలు జిపి స్థాయిలో ఐడెంటి ఫై, డి డి డబ్ల్యూ ఓ ద్వారా అంగన్వాడి టీచర్లు, ఆయాలను గుర్తించడం, వైద్యశాఖ ద్వార ఆశ వర్కర్ లందరిని వాలంటీర్లు గా చేర్చడం, మెప్మ, మున్సిపల్ ద్వార పట్టణ ప్రగతి సర్వే లో గుర్తించిన వివరాలు, పంచాయితీ ద్వార లెర్నింగ్ కేంద్రాలలో నమోదు చేయడానికి పల్లె ప్రగతి సర్వే లో గుర్తించి వివరాలు వారం ,పది రోజుల్లో గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

**ప్రజానావ, , ఇచ్చోడ :** అంగన్వాడి టీచర్లు, అంగన్వాడీల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ రాజర్శి షా సూచించారు. శుక్రవారం ఇచ్చోడ మండలంలోని ఆడేగాం బి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అంగన్వాడికి సంబంధించిన రిజిష్టర్ లు రికార్డులు, వంట గదిని, కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చిన్నారులకు తెలుగు, ఇంగ్లీష్ లో వ్రాయడం మాట్లాడడం నేర్పించాలని, నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం అం దించాలని ఆన్నారు. ఆయన వెంట మండల అధికారులు ఉన్నారు.



## ప్రాణాలు పోతే బాధ్యులు ఎవరు..?

- పట్టించుకోని అధికారులు..

**ప్రజానావ, ఆసిఫాబాద్ :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న జాతీయ రహదారి పై ఆసిఫాబాద్ అటవీ శాఖ చెక్ పోస్ట్ నుండి జాతీయ రహదారి నుండి కాగజ్నగర్ , మంచిర్యాల వైపు వెళ్లేందుకు ప్రమాదమని తెలిసినప్పటికీ రాంగ్ రూట్లో వాహనాలు వెళుతున్నాయి. గతంలో ఈ విధంగా ఉండడంతో అనేక ప్రమాదాలు జరిగినాయి. అక్కడ జరిగిన ప్రమాదాల్లో నిండా ప్రాణాలు బలి అయ్యాయి. ప్రస్తుతం ఎన్హెచ్ 363 రహదారిపైకి వెళ్లాలంటే గుండె ఫ్లైఓవర్ నుండి జాతీయ రహదారిపై వెళ్లాల్సి ఉండగా వాహనాలు రాంగ్ రూట్ లో వెళ్తున్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి సంబంధిత అధికారులు స్పందించాలి. నిర్లక్ష్యంతో ప్రాణాలు బలి అయ్యే అవకాశాలు ఉన్నాయి.





# రష్మిక క్యూట్ స్మైల్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది. బ్యాక్ టూ బ్యాక్ పాన్ ఇండియా చిత్రాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ బ్యూటీ. ఇప్పుడు చేతినిండా లతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. హిందీ, తెలుగు, తమిళంలో వరుస లు చేస్తూ అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఛలో తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ బ్యాక్ టు బ్యాక్ లు చేస్తుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది. బ్యాక్ టూ బ్యాక్ పాన్ ఇండియా చిత్రాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ బ్యూటీ. ఇప్పుడు చేతినిండా లతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. హిందీ, తెలుగు, తమిళంలో వరుస లు చేస్తూ అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఛలో తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ బ్యాక్ టు బ్యాక్ లు చేస్తుంది. పుష్పతో పాన్ ఇండియా స్టార్ గా మారింది రష్మిక మందన్న. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా ఓ పోస్ట్ షేర్ చేసింది. నా జీవితంలోకి వచ్చినందుకు చాలా థాంక్స్ అంటూ ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇక రష్మిక లేటెస్ట్ లుక్ చూసి మంత్రముగ్దులవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం రష్మిక శారీ ఫొటోస్ చూసి కుర్రకారు వావ్ అంటున్నారు. ఇకపోతే.. విజయ్ దేవరకొండ , రష్మిక రిలేషన్ లో ఉన్నారంటూ చాలా రోజులుగా చక్కర్లు కొడుతున్నాయి. అలాగే ఈ ఇద్దరూ ఎంగేజ్మెంట్ కూడా చేసుకోబోతున్నారంటూ కూడా వచ్చాయి.

# వార్ 2 సెట్‌లో అడుగుపెట్టిన ఎన్టీఆర్!!



దేవర సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులను అలరించిన జూనియర్ ఎన్టీఆర్, తన తదుపరి ప్రాజెక్ట్‌గా బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజీ 'వార్' సిరీస్‌లోని రెండవ భాగం 'వార్ 2'లో నటిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ ఎన్టీఆర్ మరియు బాలీవుడ్ యాక్షన్ హీరో హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్నఈ చిత్రం ప్రస్తుతం చర్చలు రేపుతోంది. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి, ముఖ్యంగా ఈ ఇద్దరు నటుల కలయికను చూస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి ఒక క్రేజీ డ్యాన్స్ నంబర్ చేయబోతున్నారు. ఈ ప్రత్యేక డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ ఏర్పాటు చేసి, షూటింగ్ జరుపుతున్నారు. ఈ నృత్యాన్ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ వైభవ్ మీర్చంట్ రూపొందిస్తున్నారు, ఇది సినిమా యొక్కప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన నటీనటుల జాబితాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మరియు కియారా అద్వాని ఉన్నాయి, మరి ఈ చిత్రాన్ని అయ్యన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. దీనిని యాష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తోంది, ఇది సినిమాకు మరింత పటిష్టతను ఇచ్చింది. ఈ చిత్రం ప్రత్యేకంగా ఎందుకు ఉందంటే, పాన్ ఇండియా స్టార్‌ల కాంబినేషన్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రసిద్ధి చెందిన 'వార్' ఫ్రాంచైజీ, మరియు ప్రత్యేకమైన కథ ఆసక్తిని కలిగిస్తున్నాయి. అందువల్ల, 'వార్ 2' తెలుగు మరియు హిందీ సినిమా ప్రేక్షకులకు మరింత వినోదాన్ని అందించనుంది. ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలయిక, క్రేజీ డ్యాన్స్ నంబర్, యాక్షన్ సీన్స్ ఇవన్నీ కలిసి ఈ సినిమాను బ్లాక్‌బస్టర్‌గా మార్చుతాయని అంచనా వేయవచ్చు.



## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన
# హీరోయిన్ చిత్ర శుక్లా


టాలీవుడ్ స్టార్స్ చాలామంది ఇటీవల కాలంలో తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. నిన్న మొన్నటిదాకా వరుసగా టాలీవుడ్ లో పెళ్లి బాజాలు మోగగా, ఇప్పుడేమో వరుసగా పేరెంట్స్ అవుతూ వార్తల్లో నిలుస్తున్నారు పలువురు సెలబ్రిటీ కపుల్స్. తాజాగా తెలుగులో పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ చిత్ర శుక్లా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అది కూడా కరెక్ట్ గా తన పెళ్లి ముహూర్తానికి గుడ్ న్యూస్ అందింది అంటూ సోషల్ మీడియా వేదికగా ఈ శుభవార్తను అభిమానులతో పంచుకుంది. హీరోయిన్ చిత్రా శుక్లా సోషల్ మీడియా వేదికగా తను పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది అన్న విషయాన్ని పోస్ట్ చేసింది. నాలుగు రోజుల క్రితమే అంటే సెప్టెంబర్ 30న రాత్రి 9:31 తనకు బిడ్డ పుట్టాడని వెల్లడించిన బ్యూటీ, ఇదే ముహూర్తానికి తమకు పెళ్లి జరిగిందని, ఇప్పుడు అదే ముహూర్తానికి బాబు పుట్టడంతో ఆ టైమ్ అనేది తనకు మరింత స్పెషల్ గా మారింది అంటూ ఇంస్టాగ్రామ్ లో తన న్యూ బార్న్ బేబీ ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలో అప్పుడే పుట్టిన చిత్రా శుక్లా వారసుడు చూడడానికి క్యూట్ గా ఉన్నాడు. ప్రస్తుతం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీ 2023 డిసెంబర్ లో వైభవ్ ఉపాధ్యాయ అనే పోలీసు అధికారిని పెళ్లాడింది. ఇప్పుడు మగ బిడ్డని ప్రసవించి, ఆ ఆనందాన్ని అభిమానులతో పంచుకుంటూ కొడుకు ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో అభిమానులు ఈ సెలబ్రిటీ కపుల్ పేరెంట్స్ గా మారినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా చిత్రా శుక్లా ఇండోర్ కు చెందిన అమ్మాయి. 2014 నుంచి ఈ బ్యూటీ సినిమాలు చేస్తూ వస్తోంది. బ్యాగ్రౌండ్ డాన్సర్ గా కెరీర్ ని మొదలు పెట్టిన ఈ హీరోయిన్ 2017లో రిలీజ్ అయిన 'మా అబ్బాయి' అనే తెలుగు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. పెద్దగా పాపులర్ కాకపోయినా చాలా వరకు సినిమాలలో నటించింది. తెల్లవారితే గురువారం, సిల్లీ ఫెలో, రంగుల రాట్నం, హంట్, పక్కా కమర్షియల్, ఉనికి, మస్తు షేడ్స్ ఉన్నయ్ రా, కలియుగ పట్టణం వంటి ఎన్నో సినిమాల్లో నటించి మంచి గుర్తింపును దక్కించుకుంది. మరి పెళ్లయిన తర్వాత ఈ హీరోయిన్ సినిమాల్లో నటిస్తుందా లేదంటే పర్సనల్ లైఫ్ కి పరిమితం అయి-ఏపోతుందా అనేది చూడాలి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# ఈ టిప్ పాటిస్తే కంటి చూపు రెట్టింపవుతుంది?

ఈ రోజుల్లో కంటి సమస్యలతో బాధపడే వారు చాలా ఎక్కువవుతున్నారు. కంటి నుండి నీళ్లు కారడం, కంటి చూపు మందగించడం, కళ్ల మంటలు ఇంకా కళ్లు మసకమసకగా కనిపించడం అలాగే కళ్ల నొప్పులు వంటి వివిధ రకాల కంటి సమస్యలతో మనలో చాలా మంది కూడా ఎంతగానో బాధపడుతున్నారు.అయితే మనకు మన ఇంట్లో సులభంగా లభించే పదార్థాలతో పొడిని తయారు చేసుకుని వాడడం వల్ల కంటి చూపును చాలా ఈజీగా మెరుగుపరుచుకోవచ్చు.ఇక ఈ టిప్ ని తయారు చేసుకోవడానికి మనం తెల్ల మిరియాలను, సోంపు గింజలను, బాదం పప్పును, పటిక బెల్లాన్ని ఇంకా అలాగే యాలకులను ఉపయోగించాల్సి ఉంటుంది.ఈ పదార్థాల్లో ఎన్నో పోషకాలు ఇంకా ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగుపడుతుంది.మీరు ముందుగా ఒక గిన్నెలో 50 గ్రాముల సోంపును తీసుకోవాలి. తరువాత ఇందులో 50 గ్రాముల బాదం పప్పు, 10 గ్రాముల తెల్ల మిరియాలు, 10 గ్రాముల యాలకులు ఇంకా అలాగే 100 గ్రాముల పటిక బెల్లాన్ని తీసుకోవాలి.తరువాత వీటన్నింటిని జార్ లో వేసి బాగా మెత్తని పొడిలా చేసుకోవాలి. ఇలా తయారు చేసుకున్న పొడిని గాలి తగలకుండా స్టోర్ చేసుకోవాలి. ఈ విధంగా తయారు చేసుకున్న పొడిని ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలల్లో ఒక టీ స్పూన్ డోస్ లో కలపాలి. ఈ పాలను రాత్రి పడుకోవడానికి ఒక అర గంట ముందు తాగాలి. పిల్లలకు ఉదయం పూట అల్పాహారం చేసిన తరువాత ఈ పొడిని పాలల్లో కలిపి తాగించాలి. ఈ విధంగా ఈ టిప్ ని క్రమం తప్పకుండా నెల రోజుల పాటు పాటించడం వల్ల మనం చాలా ఈజీగా కంటి సమస్యలను దూరం చేసుకోవచ్చు.అలాగే కంటి చూపు కూడా చాలా బాగా మెరుగుపడుతుంది.కాబట్టి ఖచ్చితంగా ఈ టిప్ పాటించండి. కంటి సమస్యలని చాలా ఈజీగా దూరం చేసుకోండి.



# పుట్టగొడుగులు అధికంగా తింటే ...

పుట్టగొడుగులు.. చాలామంది వీటిని తినడానికి ఇష్టపడితే కొద్దిమంది మాత్రమే వీటిని తినడానికి ఇష్టపడరు. చాలామంది వీటిని తినక పోవడానికి గల కారణం కూర చేసిన తర్వాత కొంచెం జిగురుగా ఉండడం వల్లే. పుట్టగొడుగు వల్ల లాభాలు తెలిసిన వాళ్ళు మాత్రం బట్టలు వేసుకొని మరి తినేస్తూ ఉంటారు. ఈ పుట్టగొడుగులు మనకు ఎక్కువగా పల్లెటూరి ప్రాంతంలో పొలాల గట్లపై చెట్ల కింద తేమ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో కనిపిస్తూ ఉంటాయి. అలాగే ఇటీవల కాలంలో ఈ పుట్టగొడుగుల వినియోగం పెరిగిపోవడంతో చాలామంది చాలామంది పుట్టగొడుగుల పెంపకాన్ని కూడా ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఆ పుట్టగొడుగులను పెంచుకొని లక్షల సంపాదిస్తున్నారు. ఆ విషయం పక్కన పెడితే పుట్టగొడుగు వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్న సంగతి మన అందరికి తెలిసిందే. మరి పుట్టగొడుగులు ఎక్కువగా తినడం తినడం వల్ల ఏమైనా సమస్యలు వస్తాయా అన్న విషయాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పుట్ట గొడుగుల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి.. ఇందులో పొటాషియం, కాపర్, సెలీనియం, ఐరన్, విటమిన్ డి ,బి అధికంగా లభిస్తాయి. వీటిని ఆహారంలో నిత్యం తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు దరిచేరవు. కానీ పుట్టగొడుగులను మితిమీరి తింటే మాత్రం డేంజరే అని అంటున్నారు నిపుణులు. ఈ పుట్టగొడుగులను అధికంగా తినడం వలన ఆరోగ్య సమస్యలతో పాటు తలనొప్పి కూడా వస్తుంది. కాబట్టి వీటిని అధికంగా తీసుకోకుండా పరిమితిలో మాత్రమే తీసుకోవాలి. అలాగే వీటిని అధికంగా తినడం వలన అలసట, నీరసం, గుండెకి సంబంధించిన లాంటి సమస్యలు వస్తాయి. అలాగే జీర్ణ సంబంధిత వ్యాధులు కూడా తలెత్తుతాయి. ఈ పుట్టగొడుగులను ఎక్కువగా తినడం వల్ల చర్మానికి సంబంధించిన అలర్జీలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే అలర్జీలు ఎక్కువ అవుతూ ఉంటాయి. పుట్టగొడుగులు ఎక్కువగా తీసుకోవడం వలన విరోచనాలు, వికారం, కడుపునొప్పి, వాంతులు కూడా అవుతాయి.

# వేసవిలో ఈ పదార్థాలను కలిపి తినొద్దు..

వేసవి కాలం వచ్చేసింది. ఎండలు ముదిరాయి. ఈ నేపథ్యంలో మన ఆహార అలవాట్లు కూడా మార్చుకోవడం తప్పనిసరి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.కాలు బయట పెట్టాలంటే జంకుతున్నారు. ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీని వల్ల డీ హైడ్రేషన్ సమస్య ఏర్పడుతోంది. జీర్ణ సమస్యలు, ఉదర సంబంధ సమస్యలు వెంటాడు తున్నాయి. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోతే ఇబ్బందులే వస్తాయి. ఈ నేపథ్యంలో కొన్ని రకాల ఆహారాలు కలిపి తీసుకోవడం వల్ల సమస్యలు ఎదురవుతాయి.

పాలు, పాల పదార్థాలు: పాలు, పాల పదార్థాలు కలిపి తీసుకోవద్దు. దీని వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం సమస్యలు తలెత్తుతాయి. మొటిమలు, చర్మ సంబంధిత వ్యాధులు రావొచ్చు. అందుకే డైరీ ప్రొడక్టులు పండ్లు కలిపి తీసుకోవడం అంత మంచిది కాదు. పాలు, పెరుగు, జున్ను వంటివి కలిపి తినొద్దు. దీని వల్ల కూడా మనకు అనర్థాలు వస్తాయి. పొట్టపై భారం పెరుగుతుంది. నారింజ, ద్రాక్ష, పైనాపిల్ వంటి ఆమ్ల పండ్లు కలిపి తినకుండా ఉండాలి.

వేడి ఆహారాలు, కూల్ డ్రింక్స్: ఎండాకాలంలో వేడి ఆహారం తినే సమయంలో చల్లగా ఉండే కూల్ డ్రింక్స్ తాగడం సరైంది కాదు. దీని వల్ల జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. దీంతో తిమ్మిరి, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. వేసవి కాలంలో అన్నం తినే సమయంలో గోరు వెచ్చని నీరు తాగితే జీర్ణం త్వరగా అవుతుంది. అందుకే చల్లటి వాటికి బదులు వేడివి తీసుకుంటేనే ప్రయోజనం ఉంటుంది.

పిండి పదార్థాలు: ఎండాకాలంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు అధికంగా ఉండే వాటిని తీసుకోవడం వల్ల కూడా ఇబ్బందులు ఏర్పడతాయి.దీని వల్ల కడుపుపై భారం పడుతుంది. జీర్ణ క్రియ త్వరగా జరగదు. బంగాళాదుంపల్లో పిండి పదార్థాలుఎక్కువగా ఉంటాయి. మాంసం, చేపలు, గుడ్లు వంటి వాటిలో ప్రొటీన్లు ఉంటాయి. వీటిని కలిపి తీసుకుంటే మనకు చెడు ఫలితాలు వస్తాయనడంలో సందేహం లేదు.

కొవ్వు, చక్కెర పదార్థాలు: కొవ్వు, చక్కెర పదార్థాలు కలిపి తీసుకోవద్దు. ఎండాకాలంలో ఎక్కువగా ఐస్ క్రీములు, కేకులు వంటివి ఎక్కువగా తింటాం. ఇంకా ఫ్రైడ్ లు తీసుకుంటాం. ఇందులో కొవ్వులు అధికంగా ఉంటాయి. అలాగే చక్కెర ఎక్కువగా ఉండే వాటిని తీసుకుంటే జీర్ణ సమస్యలు ఏర్పడతాయి. వీటిని కలిపి తినడం వల్ల మనకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి.





# జావ తాగితే ఎన్ని లాభాలో తెలుసా?

మనకు ధాన్యాల విలువ తెలిసిపోవడంతో వాటిని ఎక్కువగా వాడటానికి ఇష్టపడుతున్నాం. ఇటీవల కాలంలో రాగుల్లో ఉండే పోషకాల గురించి తెలియడంతో వాటిని ఎక్కువగా వాడుతున్నారు. రాగుల పిండితో రొట్టెలు, రాగి జావ, రాగులతో పలు రకాల వంటలు చేసుకుని ఏదో ఒక రూపంగా వాటిని తినేందుకు ముందుకు వస్తున్నారు. పూర్వం రోజుల్లో కూడా రాగుల ప్రాధాన్యం తెలుసుకుని వారు జావగా తయారు చేసుకుని తాగే వారు. దీంతో వారికి ఎలాంటి రోగాలు వచ్చేవి కావు. రాగుల్లో అంతటి పోషకాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కూడా రాగుల వినియోగం పెరిగింది.

పోషకాలు మెండు: రాగుల్లో పోషకాలు బాగా ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్ ఎ,బి,సిలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. పొటాషియం, కాల్షియం లు మన దేహానికి రోగాలు రాకుండా చేస్తాయి. రాగుల్లో ఉండే పాలిపినాల్స్, డైటరీ ఫైబర్ మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. రాగుల్లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటంతో చక్కెర వ్యాధి ఉన్న వారికి మంచి ఆహారం. అందుకే ఉదయం అల్పాహారంలో వీటిని తీసుకుంటే మంచిది.

**కొవ్వు నియంత్రణలో..:** కొవ్వును నియంత్రిస్తాయి. గుండెకు మేలు చేస్తాయి. రక్తసరఫరా బాగా జరిగేందుకు దోహదం చేస్తాయి. రాగుల్లో పీచు అధికంగా ఉండటంతో జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచేందుకు పాటుపడతాయి. పెద్దపేగు క్యాన్సర్ నుంచి రక్షణ కల్పిస్తాయి. శరీరంలో అధికంగా ఉన్న వేడిని తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇలా రాగులు తీసుకోవడం వల్ల మనకు ఎంతో ఉపశమనం లభిస్తుంది.

డీహైడ్రేషన్ కాకుండా..: ఎండాకాలంలో శరీరం తగినంత నీరు లేకపోతే డీ హైడ్రేడ్ అవుతుంది. ఈ ప్రమాదం నుంచి రాగులు రక్షిస్తాయి. రాగుల జావ తీసుకుంటే మనకు ఆ సమస్య ఉండదు. ముసలితనం రాకుండా చేస్తాయి. శరీరం కాంతివంతంగా మారడంలో సహకరిస్తాయి. నిత్య యవ్వనంగా కనిపించేందుకు రాగుల ఆహారం బాగా పనిచేస్తుంది. రక్తహీనతకు చెక్ పెడతాయి. కాలేయంలో ఏర్పడే అదనపు కొవ్వును కరిగించడంలో కూడా ఉకరిస్తుంది. ఇలా రాగులతో మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉండటంతో నిత్యం వాటిని తీసుకోవడం ఎంతో ఉత్తమమని ఆయుర్వేద వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు మామిడి పండ్లను తినవచ్చా?

వేసవిలో మనకు ఇష్టమైన పండు మామిడి. ఇది తీపి పదార్థాల కోసం మీ కోరికను మాత్రమే పెంచుతుంది మరియు వేసవి కాలం పాటు మామిడి పండ్లను ఎక్కువగా తినాలనిపిస్తుంది. ఇది కూడా ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు మామిడికాయ తినవచ్చా? మామిడిపండ్లు కమ్మని రుచికి ప్రసిద్ధి చెందాయి, కానీ ప్రజలకు వాటి పోషక విలువల గురించి తరచుగా తెలియదు. అవి సులభంగా అందుబాటులో ఉంటాయి మరియు మీరు వాటిని అనేక విధాలుగా మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులు మామిడి పండ్లను తినవచ్చో లేదో ఈ పోస్ట్‌లో చూడవచ్చు.

మామిడి పండ్లలో 90 శాతం క్యాలరీలు కేవలం చక్కెర నుంచే లభిస్తాయి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి కారణమవుతుంది. మరోవైపు, మామిడిలో ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెరపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. మామిడిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 51 ఉంది, ఇది తక్కువగా పరిగణించబడుతుంది. మామిడిలోని యాంటీఆక్సిడెంట్లు అధిక రక్తంలో గ్లూకోజ్ స్థాయిలకు సంబంధించిన ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఫైబర్ రక్తప్రవాహంలోకి చక్కెర శోషించబడే రేటును తగ్గిస్తుంది. అందువల్ల, మామిడి పండ్లను మధుమేహ వ్యాధిగ్రస్తుల ఆహారంలో చేర్చవచ్చు, కానీ మీ డాక్టర్ లేదా ఆరోగ్య అభ్యాసకులు సిఫార్సు చేసినట్లయితే మాత్రమే. మామిడి ఆకులు ఇన్సులిన్ ఉత్పత్తిని మరియు మీ శరీరంలో గ్లూకోజ్ పంపిణీని మెరుగుపరుస్తాయి. అవి ఫైబర్, పెక్టిన్ మరియు విటమిన్ సి యొక్క మంచి మూలం. మధుమేహం మరియు అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారికి ఇవి మేలు చేస్తాయి. మామిడి ఆకులు లేతగా ఉంటాయి, కాబట్టి వాటిని ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో వండుతారు మరియు తింటారు.

మామిడి పండ్లను మితంగా తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించబడింది. మామిడికాయలు మీ శరీరం యొక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిది. ఎండిన మామిడి కంటే తక్కువ చక్కెర ఉన్నందున మీరు ఎల్లప్పుడూ తాజా మామిడిని తినాలి. మధుమేహం ఉన్నందున, రోజుకు 1-2 మామిడి ముక్కలకు మించి తినకపోవడమే మంచిది. మీరు వాటిని మీ సలాడ్‌కు చిన్న భాగంలో కూడా జోడించవచ్చు. మీ భోజనానికి ముందు మీ పఠనాన్ని తనిఖీ చేసి, ఆపై మీ ఆహారంలో మామిడి యొక్క చిన్న భాగాన్ని చేర్చడం ఎల్లప్పుడూ మంచిది. మామిడి పండ్లు మీ చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తాయో చూడటానికి భోజనం తర్వాత మీ రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేయాలని మేము సిఫార్సు చేస్తున్నాము. మామిడి పండ్లను డెజర్ట్‌గా తీసుకోకండి, ఎందుకంటే మీరు ఇప్పటికే కేలరీలు మరియు కార్బోహైడ్రేట్లను తీసుకుని ఉంటారు. మామిడి పండ్లు మీ సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేస్తాయి. అల్పాహారం మరియు మధ్యాహ్న భోజనం మధ్య లేదా లంచ్ మరియు డిన్నర్ మధ్య మామిడికాయను అల్పాహారంగా తీసుకోవడం చాలా మంచి మార్గం. మీ సాధారణ చిరుతిండిని సగం మామిడితో భర్తీ చేయండి. మామిడి పండ్లలో ఖనిజాలు మరియు విటమిన్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, వాటిలో ఎక్కువ ప్రోటీన్ ఉండదు. వాటిని ప్రోటీన్‌తో తీసుకోవడం వల్ల మంచి చిరుతిండి అవుతుంది మరియు చక్కెర శోషణ మందగిస్తుంది. వాటిని పెరుగు, లేదా బాదం, వాల్‌నట్ వంటి గింజలతో తీసుకోవచ్చు. పుష్కలంగా ఆకుకూరలు మరియు కొన్ని గింజలతో కూడిన ఆరోగ్యకరమైన మామిడి సలాడ్ మరొక మంచి ఎంపిక. తాజా పండ్లను కలిగి ఉండటం ఎల్లప్పుడూ మంచిది, ఎందుకంటే క్యాన్డ్ పండ్లలో సాధారణంగా చక్కెర జోడించబడుతుంది మరియు తాజా పండ్లు అందించే కొన్ని ఖనిజాలు మరియు పోషకాలు లేకపోవచ్చు. ఫైబర్ లేకుండా, ఈ చక్కెర వేగంగా శోషించబడుతుంది, దీని వలన చక్కెర స్థాయి పెరుగుతుంది. ఒక గ్లాసు రసానికి తరచుగా మూడు నుండి నాలుగు పండ్లు అవసరం - అంటే ఫైబర్ లేకుండా ఎక్కువ చక్కెర. క్యాలరీ మరియు చక్కెర కంటెంట్ విషయానికి వస్తే పండ్ల రసాలు ఎక్కువ షుగర్ కంటెంట్ ఉండటం వల్ల, రసాలను సిఫారసు చేయబడలేదు. మనలో చాలా మందికి, మామిడిపండు తీసుకోవడం పరిమితం చేయడం ఒక సవాలు. నేను కూడా ఎక్కువగా మామిడిపండ్లను ఇష్టపడతాను కాబట్టి, మామిడిపండ్ల తినడం మరియు పరిమితిపై రోగులకు సలహా ఇవ్వడం చాలా క్రూరమైనదని నేను కొన్నిసార్లు భావిస్తాను. అయితే, కొన్ని ప్రాథమిక సూత్రాలు మరియు నిగ్రహాన్ని అనుసరించడం వల్ల మధుమేహ వ్యాదిగ్రస్తులు కూడా ఒక పరిమితి సంఖ్యలో మీకు ఇష్టమైన పండ్లను ఆస్వాదించవచ్చు.



Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657